23-12-2019 ఆంధ్రజ్యోతి

# నెట్‌బాల్ పోటీలకు వీఎస్ఎం విద్యార్థులు




క్రీడాకారులతో వీఎస్ఎం డైరెక్టర్ తదితరులు

రామచంద్రపురం, డిసెంబరు 23: అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల నెట్‌బాల్ పోటీలకు స్థానిక వీఎస్ఎం కళాశాలకు చెందిన ఇద్దరు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ తెలిపారు. మహిళల విభాగంలో బీకాం విద్యార్థిని పి.తేజస్వి, పురుషుల విభాగంలో బీసీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థి పీఎస్ఎస్ చైతన్య ఎంపికయ్యారని వివరించారు. పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండలో జరిగిన అంతర్ కళాశాలల పోటీల్లో వీఎస్ఎం మహిళలు, పురుషుల జట్లు పాల్గొని తృతీయ స్థానం సంపాదించినట్లు తెలిపారు. అఖిల భారత పోటీలకు ఎంపికైన విద్యార్థులు కేరళలో నిర్వహించే అఖిల భారత పోటీల్లో పాల్గొంటారన్నారు. వారిని అకడమిక్ డైరెక్టర్ ఎంఎస్ఎన్ మూర్తి, డైరెక్టర్ మధురమీనాక్షి, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, పీడీలు వీరాంజనేయులు, కె.మనోహర్ అభినందించారు.